
హంస
మా అక్షరం... సామాన్యుడి గళం వాయిస్
కర్నూలు | నంద్యాల
శనివారం | 01 మార్చి 2025 | 8 పేజీలు




అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ అందించిన

# చంద్రబాబుకు ధన్యవాదాలు



## మంత్రి టీజీ భరత్ వెల్లడి

కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్): అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సూపర్ సిక్స్ హామీలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు.

2లో..

నేర నియంత్రణకు

# గట్టిగాపని చేయాలి



- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్
- పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ
- పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి

2లో..

# అతి క్రమిస్తే.. జైలుకే!

- మాల్ ప్రాక్టీస్కు పాల్పడవద్దు
- నేటి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు
- ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలు
- ఆన్లైన్ స్ట్రీమింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం
- ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి

2లో..




కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు చక్కగా రాయాలని కర్నూలు జిల్లా ఆర్ ఐ ఓ కురువయ్య శెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనలను కళాశాల యాజమాన్యం అతిక్రమిస్తే జైలుపాలు కాక తప్పదని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద తమ విద్యార్థులు మంచిగా రాయాలని ఆ కళాశాల యాజమాన్యం వారు సమస్యలను సృష్టిస్తే కఠినంగా వ్యవహరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

17 నుండి 31 వ తేదీ వరకు

# పదో తరగతి పరీక్షలు

- ఎలాంటి పొరపాట్లు జరగకూడదు
- ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా
- పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- పరీక్షా కేంద్రాలలో తాగునీరు, లైటింగ్ వంటి వసతులన్నీ ఉండాలి

8లో..

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

## ఎంపీ బస్తిపాటి నాగరాజు

2లో..

కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్): అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన తన కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను అద్భుతంగా ప్రవేశపెట్టిందన్నారు.. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమంతో పాటు ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పించన్ల కు బడ్జెట్లో నిధులు కేటాయించడం

# తాగునీరు కలుషితం కాలేదు

- ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

2లో..



ఆత్మకూరు/నంద్యాల, ఫిబ్రవరి 28 (హంస వాయిస్): ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కొళాయి త్రాగునీటి సరఫరాలో నీరు కలుషితం కాలేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో కొళాయిల ద్వారా త్రాగునీటి సరఫరా కలుషితంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో సరఫరా అయ్యే త్రాగునీటిలో నీరు కలుషితం కాలేదన్నారు. ఆత్మకూరు పురపాలక సంఘానికి వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

## అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ అందించిన



### చంద్రబాబుకు ధన్యవాదాలు

**కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):** అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సూపర్ సిక్స్ హామీలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. అన్ని శాఖలకు ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించారని చెప్పారు. ప్రధానంగా ఇండస్ట్రీయల్ డిపార్ట్‌మెంట్‌కు రూ.3,156 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం దిశగా ముందుకు తీసుకువెళుతుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేయడంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ రూపకల్పనలో సీఎం చంద్రబాబు దార్శనికత స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

**– ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**



అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన తన కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను అద్భుతంగా ప్రవేశపెట్టిందన్నారు.. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధి , సంక్షేమంతో పాటు ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పించన్లకు బడ్జెట్లో నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు.. ఇక బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉందని ఎం.పి తెలిపారు..

## నేడు మహానందిశ్వరుడి దంపతులకు తెప్పోత్సవం

**మహానంది, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ గంగా కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వరుడికి నేడు శనివారం రాత్రి రుద్రగుండం కోనేరులో తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఏటా రథోత్సవం అనంతరం మనసుటి రోజు తెప్పోత్సవాన్ని వైభవంగా చేపడుతున్నట్లు, వేద మంత్రాలు , మంగళ వాయిద్యాలు మేళ తాళాల మధ్య తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో పలువురు దాతలు అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

# అతి క్రమిస్తే.. జైలుకే!



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను విద్యార్థులు చక్కగా రాయాలని కర్నూలు జిల్లా ఆర్ ఐ ఓ కురువయ్య శెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమ నిబంధనలను కళాశాల యాజమాన్యం అతిక్రమిస్తే జైలుపాలు కాక తప్పదని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద తమ విద్యార్థులు మంచిగా రాయాలని ఆ కళాశాల యాజమాన్యం వారు సమస్యలను సృష్టిస్తే కఠినంగా వ్యవహరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలై 20వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షల నిమిత్తము జిల్లాలో 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో మొదటి సంవత్సరం గాను 23098 మంది, రెండవ సంవత్సరం కుగాను 22227 మంది విద్యార్థులు పరీక్షలు రాయనునట్లు తెలిపారు. 29 సెంటర్లకుగాను 22 పోలీస్ స్టేషన్ లలో మూడు సెట్ల ప్రశ్న పత్రాలను భద్రపరచడం జరిగిందని సూచించారు. జిల్లాలో ఏడు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, 8 రూట్లలో పరీక్షలు రాయబోయే విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిఎం ను కోరినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సదుపాయాలు ఏర్పాటు నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖను కోరడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వాటిని ఆన్లైన్ స్ట్రీమింగ్ ద్వారా కంట్రోల్ రూమ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు కానీ ఇన్విజిలేటర్స్ ఎవరు కూడా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ తీసుకొని రాకూడదని ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి ఆదేశించడం అయినది అని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎవరైనా చూచిరాతక్ పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసు కింద చేయడం జరుగుతుంది అన్నారు. 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఉండదని హెచ్చరించారు. జిల్లాలోని 69 సెంటర్లను తనిఖీ చేయడానికి 3 ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సిట్టింగ్ స్క్వాడ్ లను, స్పెషల్ ఆఫీసర్, డి ఈ సి మెంబర్స్ స్క్వాడ్ పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే కర్నూలు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 08518 222047 ను సంప్రదించాలన్నారు.

# నేర నియంత్రణకు గట్టిగాపని చేయాలి

**కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ గట్టిగా పని చేయాలని, పెండిరగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అన్నారు. ఈ సంధర్బంగా శుక్రవారం స్ధానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండిరగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండిరగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. కేసుల వివరాలను సిసిడిపన్‌పస్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, మర్డర్ , రోడ్డు ప్రమాదాలు , పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు.. ఎదైనా విషయం పై పోలీసు అధికారులను వివరాలను అడిగినప్పుడు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలతో పాటు పోలీసు సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బైక్ నడిపేటప్పుడు లైసెన్స్ లు, హెల్మెట్ లు కలిగి ఉండాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రిరకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడూ పెండిరగ్ కేసుల వివరాలను టెలికాన్ఫరెన్స్ లో అడిగి తెలుసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు జె. బాబు ప్రసాద్, కె. శ్రీనివాసాచారి, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, సిఐలు , ఎస్ఐలు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం కాలేదు



(మొదటిపేజీ తరువాయి)

**మరియు 35 బోర్ వెల్స్ ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. ప్రజలకు ఎక్కడ నుంచి నీరు సరఫరా అవుతుందో ఆయా ప్రాంతాల్లోని ప్రతిచోట పైప్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ల్యాబ్ టెస్టుల్లో నీరు కలుషితమైనట్లు నిరూపణ కాలేదని కలెక్టర్ తెలిపారు. కలుషిత నీరు సరఫరా కావడం లేదని ప్రజలు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సిబ్బంది 24 గంటల పాటు వుండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో, డిసిహెచ్ఎస్ లను కలెక్టర్ ఆదేశించారు. 19 ఆర్ఓ ప్లాంట్ ల సరఫరా అయ్యే నీటి నమూనాలు కూడా పరీక్షల నిమిత్తం కర్నూలు రీజినల్ ల్యాబ్ కు పంపించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు పురపాలక సంఘంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి పరిశుభ్రత మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఆర్డిఓ నాగజ్యోతి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసీహెచ్ఎస్ డా. జఫరూళ్ళ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.**



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- ఆకట్టుకున్న శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలు.**

**- కరస్పాండెంట్లు..సిధిన్ సాముయెల్, శ్రీను.**

**మహానంది, ఫిబ్రవరి 28 (హంస వాయిస్)**

: సైన్స్‌తో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కరస్పాండెంట్లు సిధిన్ సాముయెల్, మల్లెల శ్రీను పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజుల పల్లి గ్రామంలోని శివరామకృష్ణ, క్రీస్తు జ్యోతి పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు పలు నమోనాలతో, ఏర్పాటుచేసిన సుప్రీంకోర్టు, హైకోర్టు, నీటితో వెలిగే విద్యుత్ బల్బులు, పలు రకాల ఇళ్ళు వస్తు విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్లు మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా ఎదగాలని, భవిష్యత్తులో మరింత విజ్ఞానం పొందాలన్నారు. చదువుతో పాటు, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ముందుకు సాగాలాని పేర్కొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు వలన, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చు అన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు సైన్స్ రంగంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో కర్నూలు జిల్లాకు అన్యాయం

**ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను విస్మరించారు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య**

**కర్నూలు. ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తయ్యావుల కేశవ్ 3,22,359 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో సూపర్ సెక్స్ పథకాలకు కొంత ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ,కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం జిల్లా ప్రజలకు బాధ కలిగించిందని, ఆశ్చర్యానికి గురిచేసిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అన్నారు.చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ లకు నిధులు కేటాయించిన పూర్తి చేస్తామని ఓట్లు వేయించుకున్నారని, అయినప్పటికీ బడ్జెట్లో కేటాయింపులు చేయకపోవడం సమంజసం కాదని ఆయన అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం లో కరువు విలయ తాండం చేస్తున్నదని కుటుంబాలు వలస పోయి జీవనం చేస్తున్నారని,జిల్లాకు సాగునీరు,త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధి లేక పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసపొతున్నారని,బడ్జెట్లో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని,సవరణలు చేసి వేదవతి,ఆర్డీఎస్ కుడికాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.



# అంకెల గారడీ గా రాష్ట్ర బడ్జెట్

**- యువజన రంగానికి రాష్ట్ర బడ్జెట్ లో తీవ్ర అన్యాయం**

**- నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు**

**- విద్యారంగానికి 30 %శాతం నిధులు కేటాయించాలి**

**- లెనిన్ బాబు డిమాండ్**




**కర్నూలు. ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడిగా ఉందని విద్యా రంగాన్ని యువజన రంగాలను పూర్తిగా విస్మరించారని ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కీ లెనిన్ బాబు* విమర్శించాడు. శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 26 సంవత్సరాలకు రాష్ట్ర బడ్జెట్ 3,22,359 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి అందులో విద్య రంగానికి పాఠశాల విద్యకు 31,805 కోట్లు , ఉన్నత విద్యకు 2,506 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో విద్య వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర బడ్జెట్లో 30% నిధుల కేటాయించాలని చెబుతే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 11 శాతం నిధులు కేటాయించి విద్యాభివృద్ధి గురించి గొప్పలు చెప్తే సరిపోదని ఆయన విమర్శించాడు ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలు కలిగిన 100 విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, ఆ స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచుతామని చెబుతూ , గొప్పలు చెప్పే చంద్రబాబు నాయుడు ఉన్నత విద్యకు కేవలం 2,506 కోట్ల నిధులు ఏమాత్రం సరిపోతాయని ఆయన ప్రశ్నించాడు. ఆర్థిక శాఖామంత్రి చైనా సామెత చెబుతూ ఏడాదికి ప్రణాళిక వేస్తే, వరి నాటండి శతాబ్దానికి ప్రణాళిక చెట్లు పెంచండి, జీవిత కాలానికి ప్రణాళిక వేస్తే, ప్రజలకు విద్య అందించండి* మంచి సామెత అయిన ఆ విధంగా నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలా చేయను పక్షంలో 5000 రూ: నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించకపోవడం ఏమిటని ? ఆయన ప్రశ్నించడం రాష్ట్రంలో పూజారులకు, ఇమాములకు, అర్చకులు,పాస్టర్లకి నెలకు 15000 ఇచ్చే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కష్టపడి చదివిన చదువుకు ఉద్యోగం దొరకక ఉద్యోగ అవకాశాల కోసం వేచి చూసే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు, నైపుణ్య అభివృద్ధి గురించి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చెప్పే మాట జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం చాలా కీలకం* అని పదే పదే చెప్తా ఉంటారని అయితే నైపుణ్య అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో కేవలం 1,228 కోట్లు మాత్రమే కేటాయిస్తే ఏ విధంగా సరిపోతుందని ఆయన ప్రశ్నించారు , యువజన పర్యాటక, సాంస్కృతిక శాఖకు కేవలం 469 కోట్ల కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించాడు ఒలంపిక్స్ గేమ్స్ జరిగినప్పుడు ఇండియాకు ఒక గోల్డ్ మెడల్ కూడా రాలేదని ఆటలను ప్రోత్సహించాలని పదేపదే చెప్పే అధికార పార్టీ నాయకులు వాటి అభివృద్ధికి ఎందుకు ఎక్కువ నిధులు కేటాయించారని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2025 26 బడ్జెట్ పై సమీక్ష జరిపి నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించే విధంగా విద్యారంగానికి 30% నిధులు కేటాయించే విధంగా చర్చలు జరపాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో ఈ బడ్జెట్ పై యువకులలో చైతన్యం నింపి రాష్ట్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించాడు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు బిసన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్* తదితరులు పాల్గొన్నారు

# వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంతాపం**

**నంద్యాల , ఫిబ్రవరి 28 (హంస వాయిస్): నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని 5 వ వార్డు నీలితొట్టివీధిలో కలుషిత నీరుతాగి ఇద్దరు మృతి చెందడం పట్ల నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. మృతులు రహంతుల్లా (50), శివపురం గ్రామానికి చెందిన బసిరూన్ (60) ఆత్మకూరులో బంధువుల ఇంటికి వచ్చి కలుషిత నీరు తాగి మృతి చెందడం భాధేస్తోందని ఎంపీ శబరి అన్నారు. మృతులకు సంతాపం తెలిపి , వారి కుటుంబ సభ్యులకు ఎంపీ శబరి సానుభూతి తెలిపారు. వెంటనే పారిశుధ్య పనులు మెరుగుపరచాలని, బాధితులకు అన్ని వైద్య సేవలు అందించాలని, పారిశుధ్య పనులు మెరుగు పరచాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు . అస్వస్థతకు గుర్రైన ఆరుమందికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. వాంతులు, విరే చనాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో ఇద్దరు మృతి చెందారన అన్నారు.**



# రాష్ట్ర స్థాయి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):** మండలంలోని పుణ్యక్షేత్రమైన అహోబిలంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దివంగత ఎంఎల్ఏ గంగులతిమ్మారెడ్డి జ్ఞాపకార్థం శాసనమండలి మాజీ విప్ గంగులప్రభాకరరెడ్డి, రామతీర్థపుట్టాలమ్మ దేవస్థానం మాజీచైర్మన్ గంగులమనోహర్ రెడ్డిల ఆశీస్సులతో గంగులసుదర్శన్ రెడ్డి సారథ్యంలో మార్చి 14, 15 తేదీల్లో రాష్ట్రస్థాయి వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు అహోబిల గ్రామసర్పంచ్ నాసారివీరమ్మ, ఆళ్లగడ్డ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నాసారినరసింహప్రసాద్, అహోబిల గ్రామ రైతు కమిటీ సభ్యులు తెలిపారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీలను మాజీ ఎంపి గంగులప్రతాపరెడ్డి ప్రారంభిస్తారన్నారు. ఈనెల 14న పాలపండ్ల వృషభరాజముల బలప్రదర్శన పోటీలు, 15న కేటగిరి విభాగం వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పాలపండ్ల వృషభరాజముల బలప్రదర్శన విభాగంలో విజేతలకు మొదటి బహుమతి రూ.40వేలు, రెండవబహుమతి రూ.30వేలు, మూడవబహుమతి రూ. 20వేలు, నాలుగవ బహుమతి రూ. 10వేలు, ఐదవ బహుమతి రూ. 5వేలు, ఆరవబహుమతి రూ.3వేలు అందజేస్తామన్నారు




## ఘనంగా ప్రపంచ టైలర్స్‌డే

**డోన్ రూరల్ , ఫిబ్రవరి 28 (హంస వాయిస్**

) డోన్ పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ లోని టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ టైలర్స్‌డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ లో కుట్టుమిషన్ రూపకర్త విలియం ఎలియాస్ హోవే చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధి మీద జీవనం సాగించే టైలర్స్ ఏకతాటిపై పోరాటాలు సాగించినపుడే ప్రభుత్వం పరంగా సంక్షేమ పథకా లను అందుకునే అవకాశం ఉందని పాలకులు టైలర్స్‌ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని టైలర్స్ అసోసియేషన్ భవనం నిర్మాణా నికి అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తామని. స్థానిక టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలా మల్లికార్జున, అన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా సీనియర్ టైలర్స్ తిక్కయ్య రహిమాన్ లను అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి ఘనంగా aసన్మానించారు. టైలర్ అనే పదానికి గొప్ప చరిత్ర ఉంది, ఇది ఫ్రెంచ్ పదం టైలర్ నుండి ఉద్భవించింది, దీని అర్థం కత్తిరించడం .ఈ రోజు వస్త్ర వాణిజ్యంలో విప్లవాత్మక మార్పులు చేసిన సాంకేతిక అద్భుతం అయిన కుట్టు యంత్రాన్ని కనుగొన్న అమెరికన్ విలియం ఎలియాస్ హోవే జన్మదినంతో సమానంగా ఉంటుంది. ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, కార్యదర్శి ఇస్మాయిల్, సహాయ కార్యదర్శి రెహమాన్, కోశాధికారి లల్లి రావు, సీనియర్స్ వివిధ గ్రామాల నుండి వచ్చిన టైలర్స్ పాల్గొన్నారు

## అమృతవల్లి అమ్మవారికి నవ కలశ తిరుమంజన సేవ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 28 ( హంస వాయిస్) : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో అమృతవల్లి అమ్మవారికి నవ కలశ తిరుమంజనం కార్యక్రమాన్ని శుక్రవారం వేద పండితులు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం అమ్మవారికి వేద మంత్రాల నడుమ అభిషేకం చేపట్టారు.**

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ముందుగా వచ్చే శుక్రవారమును సంవత్సరపు చివరి శుక్రవారం గా పరిగణిస్తారు. అందువల్ల అమృతవల్లి అమ్మవారికి నవకలశ అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు**




### నిషేధిత భూమి ఉన్నటువంటి

# ఇంటి పట్టాలుఇవ్వరాదు

**- ఎఫ్.ఆర్.టి.ఐ. జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న,**

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**


పెద్దకడబూరు, మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 262/A3 నందుగల 3.30సెంట్లు భూమిలో ఎలాంటి ఇంటి పట్టాలు ఇవ్వరాదని ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గలు తిక్కన్న, పేర్కొన్నారు శుక్రవారం పెద్దకడబూరు, మండల తహశీల్దార్ కార్యాలయంలో,తహశీల్దార్ గీతా ప్రియదర్శిని,కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 262/ఏ3లో, ఉన్న ప్రభుత్వ బరెల్ గ్రౌండ్ లో 3.30 సెంట్లు ఓపెన్ సైటు కలదని ఈ భూమి ప్రభుత్వ ఆర్ఎస్సార్ రికార్డు ప్రకారం స్మశానమని అందులో ఇది నిషిద్ధ భూమిని సదరి స్థలంలో కొంతమంది గృహాల ఉన్న అనర్హులు కొట్టాలు వేసుకొని కబ్జా ప్రయత్నంలో ఉన్నారని, ఆయన పేర్కొన్నారు ఈ భూమిని 2016 సంవత్సరం నుండి కబ్జా కాకుండా కాపాడడం జరుగుతుందని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రయోజనాలు కొరకు మాత్రమే ఈ స్థలమును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఇటీవల సమస్య లేని



ప్రభుత్వ భూముల్లో కొట్టాలు వేసుకున్న వారు పట్టాలకు అప్లై చేసుకోండి అని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని కావున తహశీల్దార్ కార్యాలయం వారు, పొరపాటున కూడా సమస్య ఉన్న నిషేధిత భూమిలో మాత్రమేపట్టాలు ఇవ్వడం గానీ దరఖాస్తులు స్వీకరించడం గాని చేయకూడదని విన్నవించారు.ఈ సర్వేనెంబర్లో మా గ్రామానికి చెందిన కమ్మరి పరమేష్, అనే వ్యక్తి,అమాయక దళితులతో ఒక్క సెంటుకు 5000/వేలు, 3 సెంట్లుకు, 20,000/నగదు, తీసుకొని ఇలా పేద ప్రజల దగ్గర.వేలరుపాయలు దండుకొని,(గడచిన) వెనుకటి,తేదీ, నెల, సంవత్సరము, వేసి ఫేక్ పట్టాలు క్రియేట్ చేసి తానే విఆర్వో, ఆర్ఐ,ఇన్సల్ వేసి తహశీల్దార్ సంతకాలతో, సీల్ వేసి ఫేక్ పట్టాలు ఇస్తున్నారని త్వరలో వీటిపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష, దృష్టికి, కూడా తీసుకొని వెళ్తామని ఆయన తెలిపారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదని, పేద ప్రజల కోసం ఎంతవరకైనా తెగించి న్యాయ పరాటం చేస్తానని బొగ్గుల తిక్కన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల తిక్కన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు రామన్న పాల్గొన్నారు

## పదవి విరమణ చేసిన ఆర్టీసీ డ్రైవర్ కు ఘన సత్కారం.

**ఆళ్లగడ్డ , ఫిబ్రవరి 28 ( హంస వాయిస్): ఆర్టీసీ డిపోలో గత 34 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందించి శుక్రవారం పదవి విరమణ చేసిన ఆర్టీసీ డ్రైవర్ గోల్కొండ షేక్ సుభాన్ వలిని అధికారులు కార్మికులు ఘనంగా సత్కరించారు. డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా సుభాన్ వలి ఒక్క యాక్సిడెంట్ చేయకుండా అత్యుత్తమ సేవలను డిపోకు అందించారని కొనియాడారు. ఆళ్లగడ్డ విద్యుత్ ఏడిఈ రవికాంత్ చౌదరి, డిపో ఎన్ఎంయు యూనియన్ నాయకులు రాజశేఖర్, ఎంప్లాయిస్ యూనియన్ దానం ,కండక్టర్ రోశన్న ,వైఎస్ఆర్ యూనియన్ సుందర్ రాజు, కార్మిక నేత రమణ తదితరులు, డ్రైవర్ వలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**



## కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బేష్

**- జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగేల రాంపుల్లారెడ్డి**

ఆళ్లగడ్డ ఫిబ్రవరి 28 (హంస వాయిస్): ఆంధ్ర రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా కూటమి ప్రభుత్వం బడ్జెట్ ఉందని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇన్చార్జి ఇరిగేల రాంపుల్లారెడ్డి శుక్రవారం తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖకు బడ్జెట్లో మంచి ప్రాధాన్యత ఇచ్చారని మొత్తం బడ్జెట్లో దాదాపు ఆరు శాతం ఆరోగ్యం మరియు వైద్య విద్యకు కేటాయించారని, అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారని అన్నారు.గత ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే ఈ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్లో కేటాయింపులు చేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించడం జరిగిందని, అటు అభివృద్ధి ఇటు సంక్షేమంతో రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి దిశగా సాగిపోతుందని మొత్తానికి అన్ని రంగాల వారికి ఈ బడ్జెట్ అనేది సంతృప్తికరంగా ఉందని జనసేన పార్టీ తాలూకా ఇన్చార్జి ఇరిగేల రాంపుల్లారెడ్డి తెలియజేశారు.

## పారా లీగల్ వాలంటీర్ లకు చట్టాలపై అవగాహన

**కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాద్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా న్యాయ సేవా సదన్ నందు పారా లీగల్ వాలెంట్రీస్ కు చట్టాలపై అవగాహన ఇవ్వడం జరిగింది. న్యాయ సేవల సహాయం కోసం న్యాయ సేవల విస్తృత ప్రచారం కోసం వీరిని ఉపయోగిస్తామని కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. అనంతరం శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ హరినాథ్ , పారా లీగల్ వాలంటీర్స్ విధులు పై మరియు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ పారా లీగల్ వాలంటీర్స్ న్యాయ సేవలు అవసరం యైన వాళ్లకు న్యాయ సహాయం అందించడం లో తోడ్పాడుతారని తెలిపారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

**- మెరిట్ ఆధారంగానే ఉద్యోగాల భర్తీ**

**- మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ**

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):**

కర్నూలు మెడికల్ కళాశాల, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోని స్టేట్ క్యాన్సర్ అయినట్లు గల వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని మెరిట్ ఆధారంగానే ఉద్యోగాల భర్తీ ఉంటుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోస్టుల మెరిట్ లిస్టు తయారీ పూర్తి స్థాయిలో నియమ నిబంధన మేరకే జరుగుతుందని అన్నారు. మెడికల్ కాలేజీలు, క్యాన్సర్ హాస్పిటల్ లలో వివిధ కేటగిరీలలో పోస్టుల భర్తీ కోసం వచ్చిన నోటిఫికేషన్ ల విషయంలో దరఖాస్తు చేసుకున్న వారు ఎటువంటి అపోహలకి గురి కావద్దని అన్ని పోస్టుల మెరిట్ లిస్టు ల పై వచ్చిన అభ్యంతరాలను పరిగణలోనికి తీసుకున్నామని అన్నారు. వాటిని పూర్తి స్థాయిలో పరిశీలించి నివృత్తి చేస్తామన్నారు. ఎటువంటి అపోహలకి తావు లేదని కావున దరఖాస్తు దారులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, అలా ఎవరైనా మిమల్ని ప్రలోభాలకు గిరిచేస్తే నేరుగా ఈ కార్యాలయానికి పిర్యాదు చేయాలని, అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఎంపిక అయిన అభ్యర్థుల సర్టిఫికెట్ల ను సదరు యూనివర్సిటీ లకి పంపి వెరిఫికేషన్ కూడా చేయిస్తామని తెలిపారు. దరఖాస్తు దారుల ఆధారాల అన్నిటినీ పూర్తి గా పరిశీలిస్తామని తప్పులు వున్నాయని తేలితే ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు.




## జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి

# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి

**- కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించండి**

**- గడువులోపు పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డిఐఈపిసి) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టమోటా, ఉల్లి, మిర్చి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ, ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పై కలెక్టర్ ఆరా తీశారు.. త్వరలో భూమిపూజ చేయనున్నట్లు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎక్స్‌టర్నల్,ఇంటర్నల్ రోడ్ల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఆదేశించారు. అదే విధంగా నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు 68 శాతం అయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజక వర్గానికి ఒక %మీావీజు% పార్క్ ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తించేందుకు సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లతో పరిశ్రమల శాఖ ,ఏపీఐఐసీ జెడ్ ఎం సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ఇందుకు సంబంధించి వారంలోపు తనకు నివేదిక పంపాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద దరఖాస్తులు పెండిరగ్ లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు.. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు నిర్వహించి కారణాలు ఏంటి అని చర్చించాలని సూచించారు..అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కూడా దరఖాస్తులు పెండిరగ్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంపస్‌పంఈ సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, సర్వే లో వెనుకబడిన మండలాలకు పరిశ్రమల శాఖ అధికారులు వెళ్లి, సర్వే పూర్తి చేసేలా సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి అయ్యేందుకు వీలుగా ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖ జీఎం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్, పరిశ్రమల శాఖ అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వానికి పంపి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంపస్‌పంఈల ఏర్పాటుపై అవగాహనా సదస్సులను నిర్వహించి, అన్ని శాఖల అధికారులను ఈ సదస్సులకు ఆహ్వానించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జి ఎం ను ఆదేశించారు.

రూ.1.69 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం.......

పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 17 క్లెయిమ్ లకు రూ.1.69 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 8 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 77,16,239/, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 6 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,61,078/, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 2 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.2,11,846/లు, సేల్స్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ క్రింద ఒక క్లెయిమ్ కి సంబంధించి రూ.86,63,428/లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 5, ఎస్సీ క్రింద 8, ఓబీసీ క్రింద 4, మొత్తంగా 17 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.

సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జీఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కోఆర్డినేటర్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నన్నారి సాగును చేపట్టండి

**- గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

*నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రతి చెంచు కుటుంబం నన్నారి సాగును చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని బైర్లుటీ చెంచు గూడెంలో నన్నారి నర్సరీ ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్, సర్పంచ్ గురువమ్మ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో అంతరించిపోతున్న నన్నారి సాగును ప్రతి చెంచు కుటుంబం చేపట్టాలన్నారు. ఈ మొక్కను తీసుకురావాలంటే గిరిజనులు అడవిలో చాలా దూరం వెళ్లాల్సి ఉంటుందన్నారు. సేకరించిన మొక్కలను దళారుల ఒక కేజీ 500 రూపాయలు చొప్పున కూడా అమ్మడం జరుగుతోందన్నారు. తాను నన్నారి నర్సరీ గురించి తెలుసుకొని రావడం జరిగిందని ప్రతి ఒక్క చెంచు గిరిజన కుటుంబం ఒక ఎకరంలోనైనా నన్నారి సాగును పెంచేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గతంలో గిరిజన స్టోర్ ఉండేదని... అందులో అటవీ ఉత్పత్తులైన కుంకుడు, చింతపండు, ముష్టి గింజలు, ఉసిరి, కరక్కాయలు తదితరాలను అమ్ముకునే వారమని గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కలెక్టర్ కు నివేదించగా తక్షణమే గిరిజన స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నన్నారి నర్సరీలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి బాగా చేశారని ఇంకా బాగా చేయాలని కలెక్టర్ ప్రోత్సహించారు. పిఎంవిడివికె ద్వారా గ్రూపులు ఏర్పాటు చేసి వారిని చైతన్యవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ప్రాజెక్టు మేనేజర్ కేజీ నాయక్, హౌసింగ్ ఏఈ, ఉపాధి ఏపీఓ, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.









## బడుగు బలహీన వర్గాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఏపీ బడ్జెట్

**- డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్**

**హోళగుంద, ఫిబ్రవరి 28 ( హంస వాయిస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏపీ అసెంబ్లీ నందు శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేశారని, నేటి రాష్ట్ర బడ్జెట్ సీఎం చంద్రబాబు నాయుడు విజనరీకి నిదర్శనమని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను అద్భుతంగా ప్రవేశపెట్టిందన్నారు. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు స్వర్ణాంధ్ర 2047 విజన్ 10 సూత్రాల లక్ష్యసాధనకు నిలువుటద్దంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మైనార్టీలు, వెనకబడిన తరగతుల అభివృద్ధికై, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖను పటిష్ట స్థితిలో నిలిపేందుకు, బడుగు, బలహీన, మైనార్టీల, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి బడ్జెట్ నిదర్శనమని అన్నారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థను బలపరిచేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారని హర్షం వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయ సభ్యులు**

**హోళగుంద, ఫిబ్రవరి 28 ( హంస వాయిస్):** సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగమై భక్తి, ధర్మం, మానవత్వంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం కార్యకర్తలు భాగ్య, లక్ష్మి, శరణమ్మ లు అన్నారు. శుక్రవారం శివరాత్రి పర్వదినాన్ని, వారోత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బ్రహ్మకుమారి ఈశ్వరియ విద్యాలయం ఆధ్వర్యంలో మేళ తాళాలతో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తూ శివుడు, పార్వతి, కృష్ణుడు, సత్యభామ తదితర వేషధారణలను వేయిస్తూ గ్రామ పురవీధులు గుండా మేళ తాళాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఈశ్వరియా బ్రహ్మకుమారి బ్రహ్మకుమారి కార్యకర్త భాగ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని, భక్తి భావనతో నడవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### కూటమి ప్రభుత్వంలో ముస్లిం

# మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

**- రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 5434 కోట్లు**

**- సి ఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ముస్లిం మైనార్టీలు**




**హోళగుంద, ఫిబ్రవరి 28 (హంస వాయిస్) :**
ఆంధ్రప్రదేశ్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి 5434 కోట్ల రూపాయలు కేటాయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు హోళగుంద ముస్లిం మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కృషి చేసిన మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్. ఎం.డి. ఫరూక్, ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైందని అన్నారు. ఇటీవలే మసీదులలో ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనంతో పాటు మసీదుల నిర్వహణ కొరకు నిధులు కేటాయించడం, ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి 5434 కోట్లు నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని, 3.22 లక్షల కోట్ల బడ్జెట్ తో ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు. అదే విధంగా రైతుల కొరకు వ్యవసాయ రంగానికి 48 వేల కోట్ల నిధులు కేటాయించడం, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మత్స్యకార భరోసా వంటి వివిధ ప్రజా సంక్షేమ పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముస్లింల సంక్షేమానికి ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించలేదని,ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో
తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్,జాకీర్, శాలి మెహబూబ్ బాష,వలి,ఇలియాస్, తన్వీర్,అబ్దుల్ రహిమాన్,హేసన్, అమన్, సలీం, ఇబాదుల్లా,సుభాన్, ఫరూక్, చిన్న హేట సర్పంచ్ హెసన్,జఫ్రుల్ల, దూదేకుల సంఘం నాయకులు పీరా సాబ్, బడేసాబ్, హుస్సేన్ పీరా,సాయిబేష్,తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

**- స్కానింగ్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ**


**- ఎట్టకేలకు కదిలిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ**

**- తరచూ స్కానింగ్ కేంద్రాల తనిఖీలు**



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):**
లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని జిల్లా సంచారం చికిత్స కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాఘు తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నగరంలోని పలు స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనికి చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం పనితీరుపై పత్రికల్లో ఉన్న వరుస కథనాల దృష్ట్యా స్కానింగ్ సెంటర్లు, ప్రైవేటు ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇలా తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండడంతో స్కానింగ్ సెంటర్ లు, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల పనితీరు మెరుగు పడుతుందని పలువురు విశ్లేషకుల ఆశభావం. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చొరవ చూపించి తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా డాక్టర్ రాఘు కర్నూల్ నగరంలోని భగీరథి,డాక్టర్.అబ్రాహిం లింకన్ స్కానింగ్ సెంటర్,సుఖీభవ విజయ కేర్ హాస్పిటల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసారు. రిజిస్ట్రేషన్,రెన్యువల్ కు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం స్కానింగ్ సెంటర్లలో మిషన్లు రిజిస్టర్ లో నమోదు, వాటి వరుస సంఖ్య, తయారీ కంపెనీ ల పేర్లను సరిపోల్చి చూశారు, వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలకు అనుగుణంగా స్కానింగ్ నిర్వహిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్ సెంటర్ల తనిఖీలో భాగంగా లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని తెలిపారు, స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ యొక్క వివరాలను ఫారం ఎఫ్ లో ఇంటి పేరుతో రాయాలని ,మొదటి కాన్పు ,రెండవ కాన్పు ఆడ,మగ ,వయస్సు, రాయాలని అన్నారు. ఫారం ఎఫ్ లు ప్రతి నెల 5 వ తేదీ లోపు ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. పిసిపిఎన్డిటి యాక్ట కింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఇప్పటికే రిజిస్ట్రేషన్లు చేయించుకున్నవారు కాలపరిమితి లోపల రెన్యూవల్ చేయించాలని తెలిపారు. ఆసుపత్రిలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమనే పోస్టర్ లను కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సంబంధిత ప్రైవేటు నర్సింగ్ హోం యజమానులు, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం అస్తి పంజరం లభ్యం



**కొత్తపల్లి , ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):** కొత్తపల్లి గ్రామ పొలిమేరలో ఉన్న కొత్తపల్లి చెరువులో ఎండిపోయిన స్థలంలో ఒక గుర్తు తెలియని మగ శవము ఉండి శవం పుర్రె ,
రెండు కాళ్లు చేతులు ఎముకలు మాత్రమే ఉండడంతో శవము వద్ద లైట్ పింక్ కలర్ ఒక టవల్, చినిగిపోయిన డ్రాయర్ ఒక జత ఆకుపచ్చని రబ్బర్ చెప్పులు ఉన్నాయి అని దానిని గుర్తు తెలియని శవముగా గుర్తించి కొత్తపల్లి గ్రామ వీఆర్వో బాబు మియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది



# మణీయం..మహానం దీశ్వరుడి రథోత్సవం

**మహానంది, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**



మహానంది క్షేత్రంలో రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయం లోని స్వామి, అమ్మవార్లతోపాటు పెళ్లి పెద్దగా వ్యవహరించిన బ్రహ్మానందీశ్వరుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి రుత్వికులు పూజలు నిర్వహించారు. రథశాల వద్ద శాస్త్రోక్తంగా నారికేళతోపాటు హోమాలు, గుమ్మడి కాయలను సమర్పించా రు. అనంతరం ఆలయం నుంచి ఉత్సవమూర్తులను రథశాల వద్దకు మేళతాళాలతో తీసుకొచ్చి రథంపై ఆశీనులు గావించారు. సాంప్రదాయం ప్రకారం కుమ్మారి వీరయ్య భక్తి శ్రద్ధలతో చేసిన కుంభాన్ని రథశాల వద్దకు తీసుకొచ్చి మూడు ప్రదక్షిణలు చేసి కుంభ బలిని సమర్పించారు. అనంతరం ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి పాటు అధికారులు సాయంత్రం రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవం సమయంలో డ్రమ్స్ కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎర్ర మల్ల మధు, పలు శాఖల అధికారులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఉదయం అశ్వవాహనంపై మహానందీశ్వరుని గ్రామోత్సవం నిర్వహించారు.ఎటువంటి అపశ్రతులు దొర్లకుండా పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య రథోత్సవం జరుగుతుంది.

# నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

**హోళగుంద, ఫిబ్రవరి 28 ( హంస వాయిస్):**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శనివారం నుండి మొదలు కానున్నాయి. ఇందులో భాగంగా హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ప్రిన్సిపల్ ప్రవీణ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరగనున్నాయి.హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ ,డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారని ప్రిన్సిపల్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు,వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లకు చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ అధికారులు సూచనలు ఇచ్చారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వార్షిక పరీక్షలు మార్చి 3 నుండి ప్రారంభం కానున్నాయి.



# నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి

**- డి ఎం హెచ్ ఓ డాక్టర్ శాంతి కళ**

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):**

ప్రతి ఒక్కరూ వారానికి ఒకరోజు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కళ తెలిపారు. శుక్రవారం కర్నూలు నగరంలో రోజా రెండవ పట్టణ ఆరోగ్య కేంద్రం 120వ సచివాలయ పరిధిలో జరిగే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రము చేపట్టాలి అన్నారు. ఇందులో బాగంగా ఆరోగ్య సిబ్బంది వారి పరిధిలోని వార్డులను సందర్శించి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వలు లేకుండ పూర్తిగా తొలగించి దోమలు పెరుగుదలను అరికట్టే విదంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ వివరాలను ఫ్రైడే డ్రై డే యాప్ నందు క్రమంతప్పక అప్‌లోడ్ చేయాలని, ఒకవేల నీటి నిల్వలు గల ప్రాంతలను గుర్తించినట్లు అయితే ఆ వివరాలను వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్ నందు అప్ లోడ్ చేసి, సంబందిత సచివాలయ సెక్రెటరీ ద్వారా సమస్య పరిష్కారం అగునట్లు చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టై అనే దోమవలన వచ్చునని , ఇది పగటిపూట కుట్టు నని , ఈ దోమ పాత రోళ్ళు , కూలర్లు , ఫ్రిజ్ లు , పూలకుండీలు , పాత టైర్లు , కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నిల్వ ఉన్న నీటిలో గుడ్లు పెట్టునని తెలిపారు. కావున వారానికి ఒక సారి నీటి నిల్వలను పూర్తి తొలగించిన తరువాత నీటిని నింపుకోవడం వలన దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చునని తెలిపారు. జ్వర లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీప పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్సలు చేయించు కోవాలని వారు తెలిపారు. తదుపరి అదే వార్డ్ లో జరుగుతున్న ఎన్ సి డి 3.0 సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్.పి.శాంతికళ తనిఖీ చేసారు. ఈ సందర్భముగా వారు మాట్లడుతూ ఈ సర్వే లో బాగంగా ఒక్కొక్క టీం రోజుకు 60 మందికి ఐ.డి లు జరరేట్ చేయాలని , క్యాన్సర్ , మధుమేహం , అధిక రక్తపోటు , రక్తహీనత తదితర అనుమానిత కేసులను గుర్తించి వైద్యాదికారి గారిచే నిర్ధారణ పరీక్షలు చేయించి తదుపరి చికిత్సలు అందునట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యకమములో పట్టణ ఆరోగ్య కేంద్రం రోజా 2 వైద్యాధికారి శ్రీవాణి , డెమో శ్రీనివాసులు శెట్టి , బయాలజిస్ట్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , ఆరోగ్య కార్యకర్తలు సుజాత , శిరీషా , ఆశా కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి. గంగా ధరప్ప ను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ

**కర్నూలు, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం పదవి వీరమణ పొందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ బి .గంగాధరప్ప ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ , నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఓంకారేశ్వరుని రథోత్సవం

**బండి ఆత్మకూరు , ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):**

**ఓంకార క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ఓంకార సిద్దేశ్వర స్వామి రథోత్సవం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన వధూవరులైన గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామిని రథంపై ఉంచారు. తర్వాత పూజారులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఓం నమశ్శివాయ అంటూ రథాన్ని భక్తిశ్రద్ధలతో లాగడానికి పోటీపడ్డారు. ఎస్సై జగన్మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ నాగ ప్రసాద్ పాల్గొన్నారు.**






# కాటికాపరుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్ ):**

స్మశానం లో గుంతలుతీసి పూడ్చే, కాల్చే కాటికాపరుల సమస్యలపై ఇప్పటికైనా అసెంబ్లీ లో చర్చించి వృత్తి దారులుగా గుర్తించడం తో పాటు 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలని యస్ జి కె యస్ రాష్ట్ర కన్వీనర్ యం డి ఆనంద్ బాబు తెలిపారు. శుక్రవారం కర్నూలు నగరం లోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్శక భవన్ లో కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యం భాస్కర్ అధ్యక్షతన జిల్లా సదస్సు ను నిర్వహించారు. సదస్సు ను ఉద్దేశించి రాష్ట్ర కన్వీనర్ యం డి ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి ఎన్ జి కృష్ణ, కెవిపియస్ రాష్ట్ర నాయకులు కె రంగమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పి యస్ రాధాకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనాన్ని భరిస్తూ ఆదిమ కాలం నుండి చేస్తున్న వృత్తిని నేటికీ పాలకులు వృత్తిగా గుర్తించకపోవడం దళిత వృత్తుల పట్ల పాలకులకుండే వివక్షకు తార్కానమన్నారు. అంటూ, ముట్టు అంటూ సాంప్రదాయాల పేరిట సొంత కుటుంబ సభ్యున్ని సైతం సచ్చిన తర్వాత ముట్టుకునేందుకే భయపడ్డ కాలం నుండి, నేటి వరకు కరోనా కంటే భయంకరమైన వ్యాధులు ప్రభలే స్మశానాల్లో వృత్తి నిర్వహిస్తూ వస్తున్న కాటికాపరుల బతుకు భద్రతకై మరింత పట్టుదలతో ఉద్యమాన్ని నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. మార్చి 10 వరకు ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలకు, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు, అధికారులకు కూడా ఇవ్వాలన్నారు. మార్చి 11న విజయవాడలో జరిగే మహా ఆందోళనకు ప్రతి ఒక్కరూ నల్ల చొక్కా తెల్ల పంచ ఎర్ర కండువా పట్టుదు కర్రతో హాజరై కాటికాపరుల సత్తా ఏంటో చూపాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఏపీ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి కరుణాకర్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి విజయమ్మ, మహిళా ప్రతినిధులు హుస్సేనమ్మ, జయమ్మ, ఎమ్మిగనూరు కోసిగి కల్లూరు కృష్ణగిరి కౌతాళం ఆదోని కోడుమూరు సి.బెళగల్ కర్నూలు వెల్దుర్తి మండలాల అధ్యక్ష కార్యదర్శులు తిమ్మన్న రాజా రమేష్ హనుమంతు దిలీప్ మదన గోపాల్ చక్రపాణి బజారి వీరేష్ బసవ యువరాజ్ ఈశ్వరయ్య ప్రకాశం నాగన్న మద్దిలేటి నాగరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు.

# జీవితంలో సైన్స్ అంతర్భాగం

**ఆళ్లగడ్డ , ఫిబ్రవరి 28 (హంస వాయిస్):** సైన్స్ జీవితంలో అంతర్భాగమని కోటకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతలమ్మ అన్నారు కోటకందుకూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫ్రెండ్షిప్ డే ఘనంగా నిర్వహించారు వర్షా లు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# 17 నుండి 31 వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు




## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ఫిబ్రవరి 28 హంస వాయిస్ ):**

మార్చి 17 నుండి 31 వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు..చీఫ్ సూపరింటెండెంట్ లు వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు.. గత 3 సంవత్సరాల్లో జరిగిన సంఘటనల దృష్ట్యా సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కేంద్రాల్లో సజావుగా పరీక్షలు జరిగేలా పోలీసులు, తహసీల్దార్ల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్ లు వెళ్లి, పరిశీలించి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.. 39 పోలీస్ స్టేషన్ లను స్టోరేజ్ పాయింట్ లుగా గుర్తించడం జరిగిందని, పరీక్ష సమయం పూర్తి కాగానే ఆన్సర్ షీట్ లు పోస్టాఫీస్ కి చేరే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు..స్టోరేజ్ పాయింట్ లను కూడా ముందుగానే చూసుకోవాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు.. స్టోరేజ్ పాయింట్ వద్ద క్వశ్చన్ పేపర్ ప్యాకెట్ లను తీసుకునే సమయంలో ఎగ్జామినేషన్ తేది, సబ్జెక్టు , పేపర్ కోడ్, మీడియం లను అక్కడే వెరిఫై చేసుకోవాలన్నారు.. ఎగ్జామినేషన్ సెంటర్ లో ఉన్న ప్రతి రూమ్ లో ఎగ్జామినేషన్ టైం టేబుల్ ను పెట్టాలన్నారు..జిరాక్స్ షాప్ సెంటర్లు పరీక్ష కేంద్రాల వద్ద లేకుండా కార్మిక శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచ్ లను పరీక్ష కేంద్రాల లోపలికి తీసుకొని రాకుండా చీఫ్ సూపరింటెండెంట్ లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు... ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్ సౌకర్యాలు ఉన్నాయా? లేదా? ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు..మాల్ ప్రాక్టీసెస్, మాస్ కాపీయింగ్ లాంటివి జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటు విద్యార్థి భవిష్యత్తుకు, ఇటు మీ కెరియర్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు..వాల్ లేని హైస్కూళ్లకు ఎస్టిమేట్లు వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, ఎగ్జామినేషన్ నోడల్ ఆఫీసర్ చంద్రభూషణ్, డిప్యూటీ డిఈవో లు, చీఫ్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు..

# కార్మికులకు మోసం చేసిన బడ్జెట్

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (హంస వాయిస్):**

రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కార్మికులకు ఏమాత్రం చోటు లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు అన్నారు.సిఐటియు కర్నూలు మండల అధ్యక్షులు హుస్సేనయ్య అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ నందు సిఐటియు మండల కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కానీ ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గాని కార్మికులకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికుల జీతభత్యాల గురించి ఏమాత్రం పొందుపరచలేదని విమర్శించారు. బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును తిరిగి ప్రారంభించి, బిల్డింగ్ కార్మికులకు తిరిగి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని కానీ బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేదని విమర్శించారు. హమాలి కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ప్రస్తావనే బడ్జెట్లో లేదని అన్నారు. షాపింగ్ మాల్స్, ప్రవేట్ హాస్పిటల్స్, విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, హోటల్స్ లలో పని చేస్తున్న కనీస వేతనాల చట్టపరధిలోకి వస్తున్న సుమారు 50 లక్షల మంది కార్మికుల ప్రస్తావన బడ్జెట్లో లేదని విమర్శించారు. 2006- 07 లో పెరిగిన వేతనాలు తప్ప ఇప్పటివరకు కనీస వేతనాలు పెంచలేదని విమర్శించారు. ఆశా వర్కర్ల జీతాల గురించి ప్రస్తావనే లేదని తెలిపారు. జీవో విడుదల చేయకపోయినప్పటికీ అంగన్వాడీలకు గ్రాడ్యూటీ పెంచిన ఘనత తమదేనని బడ్జెట్లో గొప్పలు చెప్పకున్నారని అన్నారు. కర్నూలులో ఈ.ఎస్.ఐ హాస్పిటల్ కు స్థల సేకరణ అన్నారు కానీ దానికి సంబంధించిన నిధులు కేటాయింపులు ఏమి చేయలేదని తెలిపారు. బడ్జెట్ ను సవరించి ఈఎస్ఐ హాస్పిటల్కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాల కోసం సంక్షేమం కోసం తగిన విధంగా బడ్జెట్లో మార్పులు చేయాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కూడా కార్మికుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ను సవరించి కార్మిక సంక్షేమానికి నిధులు కేటాయించేవరకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు కర్నూలు మండల కార్యదర్శి బిసన్న సిఐటియు మండల నాయకుడు రాఘవేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల నాయకులు ఆటో వర్కర్ సీనియర్ నాయకులు రామయ్య వెంకట రాముడు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రేణుకమ్మ, ఆశా వర్కర్ సీనియర్ నాయకులు రమీజాబి, సువార్తమ్మ, రాధమ్మ, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు మస్తాన్, ఏసన్న, ఆంజనేయులు, రామకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, మద్దిలేటి, కాళిదాసు, పద్మ తదితరులు పాల్గొన్నారు.